
ప్రజాశక్తి
ఆదివారం 12 అక్టోబర్ 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు




సెలవుల్లో తరగతుల నిర్వహణ సరికాదు : ఎస్‌ఎఫ్‌ఐ

ప్రజాశక్తి-నెల్లూరు : సెలవు రోజుల్లో తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులను తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురిచేయడం సరికాదని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి వెన్ను నరేంద్ర అన్నారు. రెండో శనివారం సెలవు అయినప్పటికీ నగరంలోని పలు ప్రయివేట్ కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రభుత్వ నియమనిబంధనలను తుంగలో తొక్కి తరగతులు నిర్వహిస్తుండటాన్ని గుర్తించిన ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీ ఆయా కళాశాలల ఎదుట ఆందోళన నిర్వహించారుఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి వెన్ను నరేంద్ర మీడియాతో మాట్లాడుతూ నగర ప్రాంతంలోని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు అక్రమంగా సెలవు దినాల్లో పాఠశాలలో నిర్వహించడం దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ నియమనిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న విద్యాసంస్థలపై వెంటనే జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చర్యలు తీసుకొని ఎడల ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడతామన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీ సభ్యులు వంశీ, విష్ణు, నగర కమిటీ నాయకులు చరణ్, యశ్వంత్, తాహిర్, అక్రమ్, ముజామిల్, కిరీటి, నాయకులు పాల్గొన్నారు.



'సింహపురి'కి కార్మిక ఉద్యమ చరిత్ర..

- సిఐటియు ప్రతి కార్మికుల వద్దకూ చేరాలి
- రాష్ట్ర పధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు
- 12వ మహాసభలు ఘనంగా ప్రారంభం
- నరుకూరులో భారీ ర్యాలీ, బహిరంగ సభ



మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : సింహపురి ఎన్నో కార్మికపోరాటాలకు ప్రతీకగా నిలిచిందని, మరింత విస్తృత పోరాటాలు నడపాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు అన్నారు. శనివారం టిపి గూడూరు మండలం, నరుకూరులో 12వ సిఐటియు జిల్లా మహాసభలు ఘనంగా ప్రారంభమయ్యాయి, తొలుత స్థానిక అంబేద్కర్ విగ్రహం నుంచి బహిరంగ సభా వేదిక వరకు భారీ కార్మిక ర్యాలీ నిర్వహించారు. అక్కడ జరిగిన బహిరంగ సభలో నర్సింగరావు మాట్లాడుతూ పెట్టుబడి వర్గాల రాజ్యం పోయి కార్మిక వర్గ రాజ్యం వస్తేనే కార్మికులతో పాటు అన్ని వర్గాల ప్రజలు బాగుపడతారన్నారు. జిల్లా మహాసభలు రాబోయే కాలంలో చాలా పెద్ద ఎత్తున పోరాటాలు వర్గ పోరాటాలకు నాందీగా నిలుస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. భారత దేశానికి స్వాతంత్య్రం వచ్చిన తర్వాత ఎన్నడూ లేని విధంగా కార్మికులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున దాడి చేస్తున్నాయని ధ్వజమెత్తారు. కార్మిక వర్గాలు పోరాడి సాధించుకున్న అనేక చట్టాలు, హక్కులను ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని విమర్శించారు. అనేక సంక్షేమ పథకాలు, ముఖ్యంగా కార్మిక సంక్షేమం చట్టాలు గాని, ప్రావిడెంట్ ఫండ్ గాని, ఇఎస్ఐ గాని, మెడికల్ గాని, బోనస్ గాని కనీస వేతనం గాని పోరాడి సాధించుకున్నాయేనని తెలిపారు. ఎంతో కష్టపడి పోరాడి ఇంతకాలం సాధించుకున్న వీటిని కేంద్రంలోని డబల్ ఇంజన్ బిజెపి ప్రభుత్వం, కేంద్రంతో అంటకాగుతున్న తెలుగుదేశం ఎన్.డి.ఎ భాగస్వామి ప్రభుత్వం కార్మిక వర్గాలపై పెద్ద ఎత్తున దాడి చేస్తున్నాయని విమర్శించారు. కార్మికుల హక్కులే కాకుండా సాధారణ ప్రజలందరికీ సంబంధించినటువంటి హక్కులను కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని విమర్శించారు. అందరూ తినే ధాన్యాన్ని పండించేది రైతులైతే దాన్ని మినహాయిస్తే మిగిలిన వస్తువులు, సంపద సృష్టించేది కార్మికులేనన్నారు. ఒక మనిషి తన మనిషిగా బతకడం గొప్ప విషయం కాదని, ఆలా మనుషులే కాదు ఇతర జంతువులు కూడా బతుకుతాయన్నారు. త్యాగం చేసేటువంటి లక్షణం సిఐటియుకి ఉందని అందుకే భారత దేశంలో నెంబర్ వన్ కార్మిక సంఘంగా సిఐటియు గుర్తింపు పొందిందని ప్రశంసించారు. కార్మికుల హక్కుల కోసం త్యాగాలు చేస్తుండేది, పోరాడుతుండేది ఒక్క సిఐటియు మాత్రమేనని అందుకే ఈ సంస్థలో ఉండ 1డానికి కార్మికులు ఎంతో గర్వపడాలని చెప్పారు. వేర్వేరుగా ఉంటే ఈ ప్రభుత్వాలు ఏవి పట్టించుకోవు. అందుకని అన్ని రంగాలు కలిసిపోరాడాల్సిన తరుణం ఆసన్నమైందని స్పష్టం చేశారు.

అనంతరం సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ముజాఫర్ అహ్మద్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కటారి అజయ్ కుమార్, నగర కార్యదర్శి జి.నాగేశ్వరరావు తదితరులు మాట్లాడారు. ముత్తుకూరు మండలం, కృష్ణపట్నం పోర్టు కంటైనర్ టెర్మినల్ తర లింపునకు వ్యతిరేకంగా ఆందోళన కొనసాగించింది సిఐటియు అన్నారు. పోర్టులో కార్మిక చట్టాలు అమలుకై ఉద్యమిస్తున్నదని, నేలటూరు దామోదర సంజీవయ్య థర్మల్ విద్యుత్ కేంద్రం (జెన్కో) ప్రయివేటీకరణను అడ్డుకొంది కూడా సిఐటియు అని తెలిపారు. అంతే కాకుండా రామాయ పట్నం పోర్టు నిర్వాసి తులకు న్యాయం జరగాలని సిఐటియు ఆందోళన కొనసాగిస్తోందన్నారు. పరిశ్రమల పేరుతో కార్పొరేట్ సంస్థలకు అప్పగించిన భూములలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలని సిఐటియు డిమాండ్ చేస్తోందని చెప్పారు. కోవూరు సుగర్ ఫ్యాక్టరీ కార్మికులకు పెండింగ్‌లోని జీతాలు చెల్లించాల న్నారు. సుగర్ ఫ్యాక్టరీని, పున: ప్రారంభించి రైతులకు కార్మికులకు అందుబాటులోకి తీసుకురావాలని, పామా యిల్ ఆక్వా పరిశ్రమలలో కార్మికులకు సమస్యలపై సిఐటియు పోరాడుతోందని తెలిపారు. 10 గంటల గంటల పని విధానాన్ని వ్యతిరేకిస్తూ పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని కొనసాగించాలని, అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ చట్టం తీసుకురావాలని తెలిపారు. సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సిఐటియు జిల్లా అధ్యక్షులు టివివి ప్రసాద్, మండల కార్యదర్శి రాజా, సిఐటియు జిల్లా కార్యదర్శి గోగుల శ్రీనివాసులు, జిల్లా నాయకులు రెహానా బేగం, అన్నపూర్ణమ్మ, అత్తిమూరు శీనయ్య, పెంచల నరసయ్య, మస్తానమ్మ తదితరులు పాల్గొన్నారు.



నరుకూరులో భారీ నిర్వహిస్తున్న నాయకులు, కార్మికులు



కోలాటం ప్రదర్శిస్తున్న మహిళా నాయకులు

నరుకూరులో భారీ ర్యాలీ..!

సిఐటియు 12వ జిల్లా మహాసభల సందర్భంగా శనివారం నరుకూరులో సిఐటియు నాయకులు, కార్యకర్తలు , కార్మిక వర్గ భారీ ర్యాలీ నిర్వహించింది,. స్థానిక అంబేద్కర్ విగ్రహం నుంచి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన కార్మికులు కదంతొక్కారు. డప్పులు విన్యాసాలు, ఎర్రజెండా రెపరెపలతో నరుకూరు ఎరుపమయం అయింది. నేడు నూతన నాయకత్వాన్ని ఎన్నుకోనున్నారు.




మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ముజఫర్ అహ్మద్

పేదల సంక్షేమమే ధ్యేయం..!

130 స్మార్ట్ స్ట్రీట్ షాపులు ప్రారంభం -వర్చువల్‌గా హాజరైన సిఎం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

పేదల సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని, మహిళలను చిన్న పారిశ్రామికవేత్తలు తయారు చేస్తున్నామని ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబునాయుడు అన్నారు. శనివారం సాయంత్రం నెల్లూరు నగరంలోని మైపాడు గేటు సమీపంలో నూతనంగా నిర్మించిన 130 స్మార్ట్ స్ట్రీట్ షాపులను ఆయన అమరావతి సచివాలయం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. తొలుత స్మార్ట్ బజార్ గురించి కలెక్టర్ హిమాన్షు శుక్లా వివరించారు. చంద్రబాబునాయుడు ఆన్‌లైన్ ద్వార నేరుగా లబ్ధిదారులతో మాట్లాడారు. మున్సిపల్ కమిషనర్ ఒ. నందన్ లబ్ధిదారులను పరిచయం చేశారు. తాము చిన్న చిన్న వ్యాపారులు చేసుకునేవారమని, ప్రభుత్వం తమకు షాపులు కేటాయించడం ఆనందంగా ఉందన్నారు. తమ కుటుంబాలను పోషించుకుం టామని చెప్పారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తుందన్నారు. రాష్ట్రంలోనే తొలిసారిగా నెల్లూరు నగరంలో చిరువ్యాపారులకు సొంత ఆస్తిని సృష్టించి వ్యాపారాలు పెట్టిందన్నారు. దీని ద్వార మహిళలు తమ సొంత కాళ్లపై నిలబడాలన్నారు. రాష్ట్రంలో ఈ తరహా స్మార్ట్ స్ట్రీట్ బజారులను ప్రారంభిస్తున్నామన్నారు. మంత్రి నారాయణ ఇతర దేశాల్లో పరిశీలించి ఈ తరహా వ్యాపారాలు ప్రారంభించారన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా రూ.30 వేల కోట్లతో ఫంక్షను హాల్లో అందిస్తున్నామన్నారు. నెల్లూరు జిల్లా రూపు రేఖలు త్వరలో మారబోతున్నాయని, రూ లక్ష కోట్లతో బిపిసిఎల్ ప్రాజెక్టు వస్తుందన్నారు. ఇప్పటికే ఉన్న కృష్ణపట్నం, త్వరలో రాబోతోన్న రామాయపట్నం, దుగరాజుపట్నం వస్తుందన్నారు. జాతీయ రహదారితోపాటు విమానాశ్రయం, రానుందన్నారు. మొత్తం వచ్చాక నెల్లూరు మరోలా ఉంటుందన్నారు. మంచి కార్యక్రమం నిర్వహించిన మంత్రి పి.,నారాయణ కలెక్టర్ హిమాన్షు శుక్లా, కమిషనర్ నందన్‌ను సిఎం అభినందించారు. కార్యక్రమంలో అమరావతి నుంచి ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పాల్గొనగా, నెల్లూరు నుంచి టిడిపి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఆర్‌టిసి రీజినల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, జనసేన నేత నూనె మల్లికార్జున యాదవ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిఎం చంద్రబాబునాయుడు

అంతర్జాతీయ బాలికా దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి -నెల్లూరు : అంతర్జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జనవిజ్ఞాన వేదిక నగర సమత విభాగం ఆధ్వర్యంలో పీపీసీ హాస్పటిల్ నర్సింగ్ విద్యార్థినులతో పిపిసి హాస్పటిల్ నుంచి గాంధీబొమ్మ మీదుగా విఆర్‌సి సెంటర్ అక్కడ నుంచి తిరిగి గాంధీబొమ్మ మీదుగా పీపీసీ హాస్పిటల్ వరకు ర్యాలీ చేపట్టారు. జెవివి సీనియర్ నాయకులు డాక్టర్ శీను నాయక్, జెవివి జిల్లా కార్యదర్శి ఏ. విజయ కుమార్, సమత విభాగం కన్వీనర్ విజయమ్మ, కల్చరల్ కమిటీ సభ్యులు పార్వతి సార్,సుబ్రహ్మణ్యం, జేవీవీ నగర్ కార్యదర్శి సి హెచ్ వి కష్ణ , అధ్యక్షుడు ఎంవీ మోహన్ రెడ్డి, జెవివి నాయకులు మాదాల రాము, నర్సింగ్ స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు.



ఆర్థ్రైటిస్‌పై అవగాహన అవసరం

ప్రజాశక్తి -నెల్లూరు : ప్రపంచ వ్యాపంగా ఆర్థ్రైటిస్ సమస్య తీవ్రత ఎక్కువగా ఉంటుందని, ఆ సమస్యలను నిర్లక్ష్యం చేస్తే శారీరక వైకల్యంవచ్చే ప్రమాదముందని 6వ నగర సిఐ సాంబశివరావు హెచ్చరించారు. ఈనెల 12న ప్రపంచ ఆర్థ్రైటిస్ డే ను పురస్కరించుకుని నగరంలోని అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అపోలో హాస్పిటల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరామ్ సతీష్, ఆర్థోపెడిక్ సీనియర్ సర్జన్స్ డాక్టర్ చీమల వివేకానందరెడ్డి, డాక్టర్ శశిధర్ రెడ్డి, డాక్టర్ విక్రమ్ రెడ్డి, యూనిట్ హెడ్ బాలరాజు ఆధ్వర్యంలో ఆర్థ్రైటిస్ సమస్యలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఈ కార్యక్రమం నిర్వహించారు. 6వ నగర సిఐ సాంబశివరావు జెండా ఊపి ప్రారంభించారు. అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరామ్ సతీష్ మాట్లాడుతూ ఆర్థ్రైటిస్ సమస్యలకు అతితక్కువ ఫీజుల తో రెండు ప్యాకేజీ వివరాలు వెల్లడించారు. రూ.4590/- ల విలువైన 9 రకాల ఆర్థ్రైటిస్ స్క్రీనింగ్ పరీక్షలను కేవలం రూ.1999/- లకే చేస్తున్నామన్నారు. రూ.8590/- ల విలువైన మరో స్క్రీనింగ్ పరీక్షల ప్యాకే జీని కేవలం రూ.3999/- లకే చేయనున్నట్లు తెలిపారు. డిసెంబర్ 31 వరకూ అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. ఆర్థోపెడిక్ సీనియర్ సర్జన్స్ డాక్టర్ చీమల వివేకానందరెడ్డి, డాక్టర్ శశిధర్ రెడ్డి, డాక్టర్ విక్రమ్ రెడ్డి మాట్లాడారు.



'మాలకొండ'లో అభివృద్ధి పనులు

ప్రజాశక్తి - వలేటివారిపాలెం : ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు శనివారం మండలంలోని మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రాన్ని సందర్శిం చారు. పలు అభివద్ధి పనులను ప్రారంభించారు. భక్తులకు మెరుగైన వసతులు కల్పించే దిశగా మొత్తం రూ.25 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన భవనాలను ఆయన ప్రారంభిం చారు.రూ.16 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గాల్వన్ షెడ్‌ను మరియు రూ.9 లక్షల వ్యయంతో నిర్మించిన రేకుల షెడ్‌ను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శనివారం ప్రారంభించారు. ఆ షెడ్ల నిర్మాణం వల్ల మాలకొండకు విచ్చేసే భక్తులకు సౌకర్య వంతమైన ఆశ్రయం లభించనుంది. ఆలయ ఇఒ చంద్రశేఖర్ వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, కాకుమాని హర్ష అడ్వకేట్ ప్రగడ శ్రీనివాసులు ఉన్నారు.



ఆరోగ్య కేంద్రాలలో తనిఖీ

ప్రజాశక్తి-నెల్లూరు : స్థానిక మల్లికార్జునపురం, రాజాగారి వీధి ప్రాంతాలల్లోని అర్బన్ ఆరోగ్య కేంద్రాలను జిల్లా లెప్రసీ ఎయిడ్స్ ,టీబీ అధికారి డాక్టర్ ఎస్ కే ఖాదరవల్లి తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా డాక్టర్ ఖాదరవల్లి ఎవరికైతే రెండు వారాలకు మంచి దగ్గు జ్వరం ఆకలి లేక పోవడం సాయంత్రం తప్పుడు జ్వరం రావడం అంటే లక్షణాలతో బాధపడుతున్నారు వారందరికీ గళ్ల పరీక్షలు నిర్వహించాలన్నారు.అర్బన్ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి నాగేంద్రబాబు , ఎఎన్ఎం రమణమ్మ ముంతాజ్ , విజయలక్ష్మి ఉన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి -గుడ్లూరు : గుడ్లూరులోని విద్యుత్ కేంద్రంలో సాంకేతిక లోపం రావడంతో శనివారం వేకువ జామున 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరాకి తీవ్ర అంతరాయం కలిగింది. విద్యుత్ సరఫరా చేయటానికి అధికారులు కషి చేస్తున్న ఫలితం కనిపించలేదు.వేకువ జామను ఎక్కువగా అంతరాయం కలుగుతోంది. విద్యుత్ సరఫరా సక్రమంగా జరిగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు : ఎస్‌పి

నెల్లూరు : నిబంధనలు అతిక్రమించి, అక్రమంగా బాణసంచా తయారీ, విక్రయించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని యస్.పి. డాక్టర్ అజిత వేజెండ్ల హెచ్చరించారు. శనివారం మీడియాతో ఆమె మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు కొరకు, బాణసంచా తయారీ కేంద్రాలు, స్టోరేజ్ గోడౌన్స్, మందు గుండు సామాగ్రి విక్రయించే దుకాణాలను పరిసర ప్రాంతాల భద్రతాపరమైన ప్రామాణికలను పాటిస్తున్నారా లేదా క్షుణ్ణంగా తనిఖీ చేయాలని పోలీసు అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

ఆరోగ్య శ్రీ సేవలను పునరుద్ధరించాలి : సిపిఎం

ప్రజాశక్తి-నెల్లూరు : కూటమి ప్రభుత్వం బకాయిలు చెల్లించి ఆరోగ్యశ్రీ సేవ లను తక్షణమే పునరుద్ధరించాలని, ప్రజలకు వైద్య సేవలను అందుబాటులోకి తేవాలని సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, నగర కార్యదర్శివర్గ సభ్యులు జి. నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.శనివారం సిపిఎం ఆధ్వర్యంలో 54 డివిజన్ జనార్దన్ రెడ్డి కాలనీ అర్బన్ హెల్త్ సెంటర్ ఎదుట నిరసన ధర్నా చేపట్టారు. సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు,నగర కార్యదర్శివర్గ సభ్యులు జి. నాగేశ్వరరావు, నగర కమిటీ సభ్యులు మూలం ప్రసాద్ ప్రసంగించారు. ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారన్నారు. వేల కోట్ల రూపాయలు బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించలేదని ప్రైవేట్ ఆస్పత్రిలో యాజమాన్యం రాష్ట్ర వ్యాప్తంగా బంద్ చేపట్టడంతో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందక ప్రాణాలు పోయే పరిస్థితి అనేక చోట్ల ఏర్పడిందన్నారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌లలో తగిన సౌకర్యాలు కల్పించడంలో గడచిన కాలంలో దష్టి పెట్టకపోవడంతో ప్రభుత్వ రంగంలోని ఆసుపత్రిలలో ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కొత్తగా 17 మెడికల్ కాలేజీలను ప్రైవేటు వారికి అప్పగిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల ప్రజలకు తీవ్ర నష్టం చేకూరు తుందన్నారు. నిరం తరం పి4 జపం చేస్తున్న చంద్రబాబు నాయుడు పరిస్థితి అనుభ వాన్ని దష్టిలో పెట్టుకొని ప్రభుత్వ రంగంలో వైద్య సౌకర్యాలు మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు పి సూర్యనారా యణ, నగర కమిటీ సభ్యులు బీపీ నరసింహ, కే పద్మ, శాఖా కార్యదర్శులు గడ్డం శ్రీనివాసులురెడ్డి, మట్టిపాటి శ్రీనివాసులు, ఎన్ మంజుల, స్థానిక నాయకులు ఎం భార్గవి,షేక్ మహమ్మద, షేక్ షకీల, సమీవుల్లా, నక్క వెంకటేశ్వర్లు ఉన్నారు.



ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు

మొక్కలు పంపిణీ

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్: ప్రతి కుటుంబం ఒక మొక్కను నాటి సంరక్షిస్తే గ్రామం పచ్చగా ఉండటంతోపాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని ఎంపిడిఒ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో రాళ్లపాడు గ్రామంలో ఉచితంగా మొక్కలు పంపిణీ చేశారు. దగ్గుమాటి సుబ్బారావు, కాకుమాని జోగేంద్రల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. రాళ్లపాడును హరిత గ్రామంగా తీర్దిదిద్దాలని సంకల్పించారు. ఇటువంటి కార్యక్రమాల్లో ప్రజల అందరి భాగస్వామ్యం చాలా అవసరం అని వ్యవసాయాధికారి రవికుమార్ తెలిపారు.,గ్రామ సర్పంచ్ శ్రీను, నాయకులు రమణయ్య, శ్రీనివాసులు, జనార్ధన్, వెంకట నరసింహం పాల్గొన్నారు.



మొక్కలు పంపిణీ చేస్తున్న దృశ్యం

మార్కెట్‌లో పరిశీలన

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ : నగరంలోని సంతపేటలో ఇటీవల అగ్నికి ఆహుతి అయిన పాత దుస్తుల మార్కెట్ ను నగర కమిషనర్ నందన్ తో కలిసి మంత్రి నారాయణ పరిశీలించారు. వ్యాపారస్తులతో మాట్లాడారు. ఏ కష్టం వచ్చినా తాను ఎప్పుడూ అండగా ఉంటాం అంటూ వారికి భరోసా ఇచ్చారు. అనంతరం మార్కెట్ సముదాయంలో అగ్నికి ఆహుతి అయిన దుకాణాలను తన సొంత నిధులతో మరమ్మతులు చేయిస్తున్న తీరును పరిశీలించారు. టిడిపి శ్రేణులకు, వ్యాపారులకు పలు సూచనలు చేశారు. సర్వం కోల్పోయి ఇబ్బందులు పడుతున్న తమను అన్ని విధాల ఆదుకుంటున్న మంత్రి నారాయణ కు వ్యాపారస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అగ్నిప్రమాదంలో కాలిపోయిన షాపులు అన్నిటిని మరమ్మత్తులు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించామన్నారు. 90 శాతం పనులు పూర త్యాయని, సోమవారం నుండి షాపులు పునః ప్రారంభమవుతాయని మంత్రి భరోసా ఇచ్చారు.ఆయన వెంట మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, నగర అధ్యక్షుడు మామిడాల మధు ఉన్నారు.



హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన కమిషనర్

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ : హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె. శ్రీనివాసులు నెల్లూరు పర్యటనను పురస్కరించుకొని స్థానిక జిల్లా కోర్టు ప్రాంగణంలో మొక్కలను నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ కార్యక్రమంలో పాల్గొని న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. న్యాయమూర్తి కమిషనర్ ను అభినందించి సన్మానించారు. జిల్లా అధికారులతో కలిసి కమిషనర్ కోర్టు ప్రాంగణంలో మొక్కలను నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా కోర్టు ప్రిన్సిపల్ జడ్జ్ జి. శ్రీనివాసులు, కలెక్టర్ హిమాన్షు శుక్ల, జిల్లా ఎస్పీ అజిత ఉన్నారు.



కమిషనర్‌ను సత్కరిస్తున్న హైకోర్టు న్యాయమూర్తి

రోడ్డుకు మరమ్మతులు చేసే వరకు

బిల్లు చెల్లించేదే లేదు..

పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం నిర్ణయం - ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి - కందుకూరు : నాణ్యతకు తిలోదకాలిచ్చి నిర్మించిన వెంకటాద్రిపాలెం తారురోడ్డుకు పూర్తి స్థాయి మరమ్మత్తులు జరిగే వరకు బిల్లు మంజూరు చేయకూడదని పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం నిర్ణయించింది .పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన పథకాల అమలు విభాగం ఉలవపాడు సబ్ డివిజన్ పరిధిలో ఆ రోడ్డు ఉంది. ఉలవపాడు సబ్ డివిజన్ అధికారి పోస్టు ఖాళీగా ఉండటంతో శింగరాయకొండ సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమణయ్య ఇన్‌ఛార్జి అధికారిగా వ్యవహరిస్తున్నారు. వారం రోజులకే తీవ్రంగా దెబ్బతిన్న కందుకూరు - వెంకటాద్రిపాలెం తారు రోడ్డు దుస్థితిని ప్రజాశక్తి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమణయ్య దృష్టికి తీసుకెళ్లింది. వెంకటాద్రిపాలెం రోడ్డు పనులకు ఇప్పటివరకు బిల్లు చేయలేదని ఆయన స్పష్టం చేశారు. రోడ్డు నిర్మాణ పనుల్లో కొన్ని లోపాలు జరిగాయని ఆయన అంగీకరించారు. వెట్ మిక్స్ పొరతో కలగలిపి మార్జిన్‌లోని గ్రావెల్ పోరారోలింగ్ చేయాల్సి ఉండగా అలా జరగలేదు. దీంతో వెట్ మిక్సింగ్ పొరకంటే గ్రావెల్ పొర ఎత్తుగా తయారయింది. ఫలితంగా ఆ మధ్య కురిసిన వర్షం వల్ల నీరు వెట్ మిక్సి పోరాఅంచుల్లోనే నిలవ ఉండిపోయింది. మధ్యలోని గ్రావెల్ పోరా పోరారోలింగ్ చేసే సమయంలో రోలర్ చక్రాలు తారుపొరపై పడటం వల్ల పగుళ్లు వచ్చాయని ఆయన వివరించారు. పగుళ్లు వచ్చిన ప్రాంతంలోని రోడ్డుకు పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేయి స్తామని రమణయ్య చెప్పారు. శనివారం వెంకటాద్రిపాలెం రోడ్డుపై ప్రచురిత మైన ప్రజాశక్తి వార్తకు వెంకటాద్రిపాలెం ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. కందుకూరులోని కార్యాలయానికి వచ్చి అభినందించారు. అభివద్ధి పనుల్లో జరుగుతున్న అక్రమాలను అవినీతిని నిరంతరం వెలికి తీయాలని వారు ప్రజాశక్తిని కోరారు.



Before The Honourable Deputy Registrar Of Chits / Arbitrator at Nellore
(Application for reference of a Dispute to Arbitration)
Dispute No. 23 of 2025

M/s. Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt., Ltd., Nellore, Rep.by its Manager/Foreman ... Disputant
Versus
1. Sk.Fajil Ahmad
and Others ... Opponents

Notice

To,
Opp-2. **Sk. Gafar,** S/o **Sk.Mahaboob Basha,** Occ: Business, resident of D.No.20-5-9, Virat Nagar, Khatija Mosque Line, Old Bypass Road, Nellore - 524001.
Opp-3. **Sd. Niyaz,** S/o **Khaja Mohiddin,** Occ: Business, resident of D.No.20-4-618, Meclins Road, Kotamitta, Nellore-524001.
పై నెంబరున డిస్‌ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్‌చిట్స్,నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసులో మీకు నోటీసునిమిత్తం **తే31-10-2025ది**కి వాయిదా వేసియున్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైనతెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

దామా ధమరేశ్వర్, బి.ఎ., బి.ఎల్.,
డిస్‌ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

Before The Honourable Deputy Registrar Of Chits / Arbitrator at Nellore
(Application for reference of a Dispute to Arbitration)
Dispute No. 255 of 2023

M/s. Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt., Ltd., Nellore, Rep.by its Manager/Foreman ... Disputant
Versus
1. Sk.Gafar
and Others ... Opponents

Notice

To,
Opp-2. **Sk.Zuber,** S/o **Sk.Basheer,** resident of D.No.21-5-38, Kamati Street, Chinna Bazar, Nellore -524001.
Opp-4. **Sk. Shafia,** W/o **Sk. Gafar,** resident of D.No.20-5-9, Virat Nagar, Khathija Masjid Line, Old Bypass, Nellore- 524003.
పై నెంబరున డిస్‌ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్‌చిట్స్,నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసులో మీకు నోటీసునిమిత్తం **తే31-10-2025ది**కి వాయిదా వేసియున్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైనతెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

దామా ధమరేశ్వర్, బి.ఎ., బి.ఎల్.,
డిస్‌ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

In The Court of The III rd District Judge : Nellore
O.S.No. 124 / 2011
1. Syed Haneef (Died)
and 4 others - Plaintiffs
Vs
1. Rallapalli Kamala (Died)
and 12 others - Defendants

Notice

To
D12. Vemireddy Ranapratap,
S/o Late **Vemireddy Ravindra Reddy,**
Residing at Gangavaram Village,
Kovur Mandal, SPSR Nellore District.
D13. Vemireddy Mahathi,
D/o Late **Vemireddy Ravindra Reddy,**
Residing at Gangavaram Village,
Kovur Mandal, SPSR Nellore District.
పై నెంబరు కేసులో వాదులు మీ మీద పైవారి కోర్టులో దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే17-10-2025ది** కి వాయిదా వేసియున్నారు. ఆ రోజు **ఉదయం 10.30 గం॥లకు** మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

వేళ్ళ ఉపేంద్ర రావు, బి.కాం., బి.ఎల్.,
వాదులు తరపు అడ్వకేటు, నెల్లూరు.

In The Court of The Principal Junior Civil Judge : Nellore
O.S.No. 373 / 2023
Kuvvakollu Venkata Rao - Plaintiff
Vs
Puttapu Madhu - Defendant

Notice to Defendant

Puttapu Madhu,
S/o **Narasaiah,**
R/o Thikkavarapadu,
Venkatachalam Mandal, Nellore.
పై నెంబరు కేసులో వాది మీ మీద పైవారి కోర్టులో దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే13-10-2025ది** కి వాయిదా వేసియున్నారు. ఆ రోజు **ఉదయం 10.30 గం॥లకు** మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

నక్కా నాగరాజుయాదవ్, బి.ఎ., బి.ఎల్.,
వాది తరపు అడ్వకేటు, నెల్లూరు.



పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కావలి

ప్రతి ఏడాది 8, 9, 10 తరగతి విద్యార్థులు నిర్వహించే చెకుముకి సంబరాలు పోస్టర్‌ను కావలి పట్టణ ప్రముఖ వైద్యులు, కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ చేతులమీదుగా ఆవిష్కరణ చేశారు. పట్టణంలోని రవి నర్సింగ్ హోమ్‌లో కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అధ్యక్షులు తోట.వెంకటేశ్వర్లు అధ్యక్షతన విస్తృత కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవాధ్యక్షులు, అధ్యక్షులు డాక్టర్ బెజవాడ. రవికుమార్, తోట.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత 28యేళ్లుగా ఉపాధ్యాయులు, వివిధ సంస్థల సహకారంతో కావలి పట్టణంలో జనవిజ్ఞాన వేదిక చెకుముకి సైన్స్ సంబరాలు విజయవంతంగా నిర్వహిస్తుందని, విద్యార్థుల్లో సైన్స్‌పై అభివృద్ధి పెంపొందించడానికి తోడ్పడే విధంగా రూపొందించిన సైన్స్ సంబరాలను విద్యాశాఖ కూడా ప్రోత్సహిస్తుందన్నారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా పాఠశాల స్థాయి అక్టోబర్ 18న, మండలస్థాయి / పట్టణస్థాయి నవంబర్ 1న, జిల్లాస్థాయి నవంబర్ 23న, రాష్ట్రస్థాయి డిసెంబర్ 12, 13, 14 తేదీలలో చెకుముకి టాలెంట్ టెస్ట్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు, చెకుముకి సంబరాల్లో పాల్గొనడానికి 8, 9, 10 తరగతులలోని విద్యార్థులు అందరూ అర్హులని పేర్కొన్నారు. పాఠశాల స్థాయిలో సంబరాలు (చెకుముకి టాలెంట్ టెస్ట్) జన విజ్ఞాన వేదిక వారు అందించు ప్రశ్నపత్రంతో కూడిన "కీ" పేపర్‌తో నిర్వహించి, 8, 9, 10 తరగతుల విద్యార్థుల్లో - ప్రతి తరగతిలోను మొదటి స్థానం పొందిన ఒక్కో విద్యార్థిని ఎంపిక చేసి, ముగ్గురు విద్యార్థుల జట్టును మీ పాఠశాల జట్టుగా పై స్థాయి సంబరాల (మండల / పట్టణస్థాయి)కి పంపాలని విజ్ఞప్తి చేశారు. ఇదేవిధంగా ప్రతి సంవత్సరం సహకరిస్తున్నట్లుగానే ఈ సంవత్సరం కూడా చెకుముకి టాలెంట్ టెస్ట్‌కు సహకరించాలని కోరుతున్నారు. కార్యక్రమంలో కావలి పట్టణ జనవిజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ.రవికుమార్, అధ్యక్షులు తోట.వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి.హరనాథ్, కోశాధికారి టి.సుబ్రహ్మణ్యం, జె.వి.వి. జిల్లా ఉపాధ్యక్షులు పాపిశెట్టి. జానకిరామ్, జిల్లా కార్యదర్శి వేములపాటి.మాధవ, కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక ఉపాధ్యక్షులు కందికట్టు.నారాయణ, శ్రీకర్ల.వెంకయ్య, సి.శ్యామ్, సహాయ కార్యదర్శులు అమిరెడ్డి.ఎజ్రారెడ్డి, రాయపాటి.దిలీప్ కుమార్, రాపూరి.బాబ్జి, మండవ.వెంకట రమణయ్య, కార్యవర్గ సభ్యులు ఎస్.కె.ఖాదర్, ఎస్.కె.రఫీ, జెవివి కార్యకర్త నిజాం, తదితరులు పాల్గొన్నారు.

'సంయుక్త'కు సేవా పురస్కారం



ప్రజాశక్తి-కావలి

తిరుపతి నగరం, మహతి ఆడిటోరియంలో కలాం ట్రస్ట్ చైర్మన్ సిరివెళ్ల బాషా ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన డాక్టర్ ఎ.పి.జె.అబ్దుల్ కలాం జయంతి ఉత్సవాల్లో భాగంగా సంయుక్త సేవా సంస్థ ద్వారా గత 12 సంవత్సరాలుగా అందిస్తున్న సేవలను గుర్తించిన డాక్టర్ ఎ.పి.జె.అబ్దుల్ కలాం విశిష్ట సేవా పురస్కారం అవార్డును అందజేశారు. ఈ అవార్డును సంయుక్త సేవా సంస్థసభ్యులు వై.రమేష్ అందుకున్నారు. ఈ సందర్భంగా కలాం ట్రస్ట్ చైర్మన్ సిరివెళ్ల బాషా మాట్లాడుతూ, సమాజ శ్రేయస్సు కోసం, నిరంతరం సేవలు అందిస్తున్న, అనేక సంస్థలను గుర్తించి, నేడు డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం పేరు మీద అవార్డులు అందజేస్తూ ఉన్నామని తెలిపారు. దానిలో భాగంగానే కావలి పట్టణంలో అనేక సేవలందిస్తూ, ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్న, సంయుక్త సేవా సంస్థకు, అవార్డును ప్రదానంచేయడం సంతోషంగా భావిస్తున్నామని తెలిపారు. సంస్థవ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ తమ సంస్థకు డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం అవార్డును అందజేసిన కలాం ట్రస్ట్ చైర్మన్ సిరివెళ్ల బాషాకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు. తమ సంస్థ పేరును ఎన్నుకున్న కావలి కలాం ట్రస్ట్ అధ్యక్షులు పి వి సాయి తేజకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు. ఈ అవార్డును అందుకున్న తమ సంస్థ ద్వారా వై.రమేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.




రెడ్‌క్రాస్ కేన్సర్ ఆస్పత్రి కోఆర్డినేటర్‌గా కలికి శ్రీహరిరెడ్డి

ప్రజాశక్తి-కావలి

నెల్లూరు రెడ్‌క్రాస్ కేన్సర్ ఆసుపత్రి కోఆర్డినేటర్‌గా కావలికి చెందిన రెడ్‌క్రాస్ బాధ్యులు, ప్రముఖ సంఘ సేవకులు కలికి శ్రీహరిరెడ్డి బాధ్యతలు చేపట్టారు. శనివారం కేన్సర్ ఆసుపత్రిలో జరిగిన కేన్సర్ ఆసుపత్రి నిర్వహణ కమిటీ, దాతల సమావేశంలో నెల్లూరు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ క్యాన్సర్ హాస్పిటల్‌కు కోఆర్డినేటర్లుగా నెల్లూరుకు చెందిన యాలమూరి రంగారావు (రంగయ్య నాయుడు)తో పాటు కలికి శ్రీహరి రెడ్డి బాధ్యతలు చేపట్టారు. కేన్సర్ హాస్పిటల్లో రానున్న రోజుల్లో ఎవరి కైనా ఏవైనా ఇబ్బందులు ఉన్న అనారోగ్యంగా ఉన్నరోగులకు కలుగు ఇబ్బందులు ఏమైనా ఉంటే తెలియజేయవచ్చున్నారు. అలాగే కోఆర్డినేటర్లు అహర్నిసం రోగులకు సేవలు అందజేస్తామని తెలియజేశారు. హాస్పిటల్ అభివృద్ధికి పూర్తి సమయం కేటాయిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో నెల్లూరు జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కోశాధికారి సురేష్ కుమార్ జైన్, రెడ్‌క్రాస్ మేనేజింగ్ ఇన్ కమిటీ మెంబరు డాక్టర్ రాజేంద్రప్రసాద్, కేన్సర్ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నాగేశ్వర రావు, జనరల్ మేనేజర్ ఐ.భక్తవత్సల రెడ్డి, డాక్టర్ హరిత రాణి, డాక్టర్ మౌనిక రెడ్డి, సబ్ కమిటీ నెంబర్లు రజనీ, ప్రతాప రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తప్పిన పెను ప్రమాదం

ప్రజాశక్తి-కోవూరు



వివరాలు నమోదు చేస్తున్న పోలీసులు

మండలంలోని ఆర్‌కె పెట్రోల్ బంక్ సమీపంలో శనివారం తెల్లవారుజామున ఒక పెను ప్రమాదం తప్పింది. భువనేశ్వర్ నుంచి బెంగళూరు వైపు వెళ్తున్న శ్రీ నవీన్ ట్రావెల్స్ బస్సు అదుపు తప్పి జాతీయ రహదారిపై బోల్తా పడింది. బస్సులో 40 మంది ప్రయాణికులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అదృష్టవశాత్తూ పెద్ద ప్రమాదం తప్పగా, సుమారు పది మందికి స్వల్ప గాయాలయ్యాయి.ప్రయాణికుల సమాచారం ప్రకారం, బస్సు వేగంగా వెళ్తుండగా డ్రైవర్‌కు కంటికి మసకచూపు రావడంతో క్షణాల్లోనే నియంత్రణ కోల్పోయి వాహనం రోడ్డుపక్కకు వాలిపోయిందని తెలిపారు. బస్సు బోల్తా పడటంతో ప్రయాణికులు ఒక్కసారిగా భయాందోళనకు గురై ఆర్తనాదాలు చేశారు. ప్రమాద సమయంలో రోడ్డు పక్కగా వెళ్తున్న వాహనదారులు వెంటనే సహాయం చేసి గాయపడినవారిని రక్షించారు.ఈ ఘటనలో తిరుపతికి చెందిన నాలుగేళ్ల సంవిక అనే చిన్నారి తీవ్రంగా గాయపడగా, ఆమెను తక్షణమే నెల్లూరు అపోలో ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మిగతా గాయపడినవారు స్థానిక ప్రయివేట్ ఆసుపత్రుల్లో ప్రాథమిక చికిత్స పొందినట్లు పోలీసులు తెలిపారు.సమాచారం అందుకున్న కోవూరు సిఐ సుధాకర్‌రెడ్డి, ఎస్‌ఐ రంగనాథ్‌గౌడ్ బృందంతో కలిసి సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. ప్రమాదానికి కారణాలు తెలుసుకునేందుకు కేసు విచారణ ప్రారంభించారు.

ప్రమాదాల నివారణకు రక్షణ చర్యలు

ప్రజాశక్తి-సంగం

సంగంలో రోడ్డు ప్రమాదాలు జరిగే పలు ప్రాంతాల వద్ద ఎస్‌ఐ రాజేష్ శనివారం రక్షణ చర్యలు చేపట్టారు. పెరమన, సంగం, దువ్వూరు జంక్షన్ ల వద్ద రేడియం స్టిక్కర్ల తో ఉన్న డ్రమ్ములను ఏర్పాటు చేశారు. వాహనాల వేగ నియంత్రణపై వాహనదారులకు అవగాహన కల్పించారు. ప్రతిఒక్కరూ రోడ్డు నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. వాహనదారులు తప్పనిసరిగా వేగ నియంత్రణ పాటించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పలుచోట్ల సిజెఐపై దాడికి ఖండనలు



కావలిలో..



బిట్రగుంటలో..

ప్రజాశక్తి-కావలి

సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్‌పై తన కాలి బూటుతో దాడి చేసిన రాకేష్ కిషోర్ అనే న్యాయవాదిపై తక్షణం చర్యలు తీసుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ప్రజాస్వామ్య వాదుల ఐక్యవేదిక, రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో శనివారం రాత్రి స్థానిక ఉదయగిరి బ్రిడ్జి సెంటర్లోని బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. సిజెఐ బి ఆర్ గవాయ్ ఉద్యోగ బాధ్యతలు చేపట్టే సందర్భంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌కు నమస్కరించినందున ఆయన పై హిందూ మతతత్వవాదులు కక్షగట్టారని వక్తలు పేర్కొన్నారు. ఒక విష్ణువు మహా విష్ణువు విగ్రహం విషయంలో సుప్రీంకోర్టులో పిల్ వేయగా విగ్రహం విషయం ఆర్కియాలజీ డిపార్ట్మెంట్‌కు చెందినదని అది కోర్టు పరిధిలోకి రాదని పిటీషన్ తిరస్కరించారన్నారు. ఈ విషయం దృష్టిలో ఉంచుకొని మతతత్వవాది రాకేష్ కిషోర్ 10 రోజుల తర్వాత కావాలని తన కాలి బూటును సిజెఐపై విసిరారని వారు తెలిపారు. ఈ ఘటనను దేశంలోని అత్యున్నత స్థానంలో ఉన్న ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోడీ లాంటి వారు కూడా ఖండించకపోవడం భారతదేశ దౌర్భాగ్యమన్నారు. తక్షణం మతతత్వవాదిని అదుపులోకి తీసుకుని కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ సందర్భంగా ఆ వేదికల నాయకులు ఆనంద రావు, మేడికొండ సుకుమార్, అడ్వకేట్ ఎల్ఎంటి వెంకటేశ్వర్లు, గంధం ప్రసన్నాంజనేయులు తదితరులు ప్రసంగించారు. ప్రజాస్వామ్యవాదులు, అంబేద్కరిస్టులు పూజల జయప్రకాష్, పాలేటి పుల్లయ్య బోధి, ఎం.సుదర్శన్, జ్యోతిబాల అంకులు, మద్దుల వెంకటేశ్వర్లు, కరవది భాస్కర్, దర్శకుల, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : భారతదేశంలో అత్యున్నతమైన న్యాయస్థానంలో చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్‌పై దాడి హేయమైన చర్యాన్ని బోగోలు సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల వెంకయ్య పేర్కొన్నారు. సందర్భంగా శనివారం బోగోలు సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భారతదేశంలో ప్రపంచంలో కెల్లా ఎన్నో భాషలు, ఎన్నో మతాలు, వివిధ సంస్కృతులు కలిగిన ప్రజాస్వామ్య వ్యవస్థలో జబువంటి పవిత్రమైన రాజ్యాంగ గౌరవమైన న్యాయమూర్తిపై ఆర్ఎస్ఎస్ న్యాయవాది రాకేష్ కిషోర్ కాలి బూటుతో దాడి చేయడం అమానుషమైన చర్యగా సిపిఎం బోగోలు మండల శాఖ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. కార్యక్రమంలో సిఐటియు కార్యదర్శి చల్లా నరహరి, సిఐటియు కోశాధికారి ఎస్.కె.అన్వర్ బాషా, సిఐటియు ఉపాధ్యక్షులు ఎస్.కె. బాదుల్లా, బోగోలు భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు తాళ్లూరు శ్రీనివాసులు, విశ్వనాథరావుపేట శాఖ కార్యదర్శి ఎన్.రామయ్య, కడనూతల శాఖ కార్యదర్శి పోట్లూరి శ్రీనివాసులు, రేవతి, పి.శ్రీనివాసులు, సిపిఎం నాయకులు, భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

కొలువుదీరిన జొన్నవాడ ఆలయ పాలకమండలి

- సేవా భావంతో పనిచేయాలని వేమిరెడ్డి దంపతుల సూచన



వేమిరెడ్డి దంపతులను సత్కరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షి తాయి అమ్మవారి దేవస్థానం నూతన కమిటీగా ఎన్నికైన సభ్యులు సేవా భావంతో పనిచేయాలని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సూచించారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన జొన్నవాడ దేవస్థానం నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం శనివారం ఆలయంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వేమిరెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ భక్తుల మనోభావాలను గౌరవిస్తూ ఆలయ ప్రతిష్టను పెంచేలా ధర్మకర్తల మండలి నడుచుకోవాలన్నారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ఆలయ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలని ఆదేశించారు. ఆలయానికి విచ్చేస్తున్న భక్తులకు దర్శనాలలో ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలన్నారు. భక్తులకు వసతి, అన్నదాన ఇతర సౌకర్యాలు మెరుగుపరచాలన్నారు. ప్రసాదాల నాణ్యతను కొనసాగించాలన్నారు. ఆలయ అభివృద్ధికి ఏ సమయంలో అవసరమైనా తమను సంప్రదించాలన్నారు. అధికారులను సమన్వయం చేసుకొని వివాదాలకు తావివ్వకుండా పనిచేయాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో టెంపుల్ టూరిజం కార్యక్రమంలో భాగంగా ఆలయ అభివృద్ధికి ఆమె కృషి చేస్తానన్నారు. అనంతరం ధర్మకర్తల మండలి సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అర్చకులు వేమిరెడ్డి దంపతులకు అమ్మవారి దర్శనం కల్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ధర్మకర్తల మండలి సభ్యులు చైర్మన్‌గా తిరుమూరు అశోక్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. సభ్యులుగా నక్కల శివకృష్ణ, తిరువాయపాటి నందకుమార్, పెన్నమూరు సుమలత, జొన్నలగడ్డ వరలక్ష్మి, పెయ్యల చాముండేశ్వరి, కీలకపు శ్రీనివాసులు, సూరాయపాలెం ప్రత్యూష, ముంగర సుధాకర్, రామయనం సుధారాణి, ఎక్స్అఫిషియో సభ్యులు వారణాసి శివగంగా ప్రసాద్ ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో ఆలయ ఇఒ ఆర్వ భూమి శ్రీనివాసులు రెడ్డి, మున్సిపాలిటీ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ, పట్టణ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు, రూరల్ అధ్యక్షులు బెజవాడ జగదీశ్‌రెడ్డి, జొన్నవాడ సర్పంచ్ పెంచలయ్య, మండలాల నాయకులు పాల్గొన్నారు.


బాలికల శ్రేయస్సే భవితకు మార్గం

- పలుచోట్ల జెవివి ఆధ్వర్యంలో బాలికల దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



ఆధునిక యుగంలో ఆడపిల్లలు తమ గళాన్ని వినిపించే అవకాశాలు పెరిగిన.. హక్కుల సాధనలో వారు సవాళ్లను ఎదుర్కొంటున్నారని ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకురాలు వై.మెర్సీ పేర్కొన్నారు. శనివారం ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వం ఎస్‌సి బాలికల హాస్టల్లో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించారు. అనంతరం మెడికల్ క్యాంపు నిర్వహించారు. కార్యక్రమంలో షేక్.ఖాదర్ మున్నీసా ఎస్‌సి బాలికల హాస్టల్, జెవివి జిల్లా నాయకులు కె.సి.కృష్ణయ్య, ఒంటేరు మల్లికార్జున, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సంధాని, జెవివి వినాయకులు బి.శ్రీనివాసులు, ఆత్మకూరు రెడ్‌క్రాస్ సెక్రటరీ సాదిక్ హుస్సేన్, ప్రజానాట్య మండలి నాయకులు గద్దర్ బాబు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-కోవూరు : జెవివి ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని స్థానిక బాలికల హాస్టల్లో ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ వెంకట యశస్విని పాల్గొన్నారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి సమతా విభాగం అధ్యక్షురాలు పి.విజయమ్మతో విద్యార్థినులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, కోశాధికారి బుజ్జయ్య, కోవూరు మండల అధ్యక్షులు బి. శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, రహమతుల్లా, వెంకయ్య, భాస్కర్, జయప్రకాష్, యుటిఎఫ్ ఖాజావలి, జెవివి ఖాజావలి, హాస్టల్ వార్డెన్ పాల్గొన్నారు. కార్యక్రమంలో 200పైగా విద్యార్థులు పాల్గొన్నారు.

పొలాల్లో జంతు కళేబరాలు

- చర్యలు తీసుకోవాలని వ్యకాసం విజ్ఞప్తి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పురపాల సంఘం 2వ వార్డు వెంకట్రావుపల్లి వ్యవసాయ పొలాల్లో చనిపోయిన జంతు కళేబరాలను వేస్తున్నారని, ఇలా వేయడం సముచితం కాదని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లక్కు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇటీవల వెంకట్రావుపల్లి గృహాల సమీపంలో పందులు చనిపోయి ఉంటే సోషల్ మీడియాలో కథనాలు వచ్చిన తరువాత మున్సిపల్ అధికారులు తొలగించారన్నారు. స్వచ్ఛ అవార్డు పొందిన ఆత్మకూరు మున్సిపాలిటీలో ఇలా బహిరంగంగా జంతువుల కళేబరాలను పారవేయడం ద్వారా ప్రజారోగ్యానికి ఇబ్బంది కలుగుతుందని, మున్సిపల్ అధికారులు స్పందించి వెంటనే ఈ చర్యలను నిలుపుదల చేయాలని ఆయన కోరారు.

మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణను అడ్డుకుంటాం..



ఆత్మకూరులో..

ప్రజాశక్తి-ఆత్మకూర్ అర్బన్

మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి మరో ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుట్టిందని, కోటి సంతకాల సేకరణతో కూటమి ప్రభుత్వ కుట్రను అడ్డుకుంటామని నాయకులు పేర్కొన్నారు. ఆత్మకూరు పట్టణంలోని మాజీ ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో వైసిపి పట్టణ అధ్యక్షులు నాగులపాటి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైసిపి నియోజకవర్గ పరిశీలికులు పేర్నాటి కోటేశ్వరరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ ఆదిశేషయ్య, పట్టణ అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర ఎస్‌సిసెల్ కార్యదర్శి కొండా వెంకటేశ్వర్లు, నియోజకవర్గ లీగల్‌సెల్ అధ్యక్షులు నందా ఓబులేసు మాట్లాడారు. అక్టోబర్ 28న నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహించాలని, నవంబర్ 12వ తేదీ జిల్లాస్థాయిలో నిర్వహించే ర్యాలీలో అందరూ పాల్గొనాలన్నారు. ప్రతి నియోజకవర్గంలో 60 వేల సంతకాలు సేకరించడమే లక్ష్యంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, నవంబర్ 26వ తేదీ సేకరించిన కోటి సంతకాలను జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంలో గవర్నర్‌కు వినతిపత్రం అందజేస్తామన్నారు. కూటమి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై వైసిపి నిత్యం ప్రజలపక్షాన నిలిచి పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు నోటి వినయ్ కుమార్ రెడ్డి, పులిమి రమేష్ రెడ్డి, ముతీవర్, కల్పనా రెడ్డి, నందవరం ప్రసాద్, కామాక్షయ్యనాయుడు, బాల అంకయ్య, తోడేటి మణి, మస్తాన్ వలీ, పాలేటి వెంగళ్ రెడ్డి, మునీర్, కొండయ్య, నందవరం ప్రతాప్, సుబ్బారెడ్డి, జనార్ధన్‌రెడ్డి, మీరా మొహిద్దీన్, మల్లికార్జున, చైతన్య, మధు, సుబ్బయ్య, షారూక్, గోవర్ధన్, బ్రహ్మానాయుడు, విష్ణు, వెంకటేష్, అక్రమ్, ఆచారి, తదితరులు పాల్గొన్నారు.



బిట్రగుంటలో..

ప్రజాశక్తి-బిట్రగుంట : ప్రతి పేదవాడికి కార్పొరేట్ వైద్యం అందించడమే లక్ష్యంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పనిచేసిందని బోగోలు మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు పేర్కొన్నారు. బోగోలు మండలం వైసిపి కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో కక్ష సాధింపు చర్యలు జరుగుతున్నాయని వైసిపి కార్యకర్తలను నాయకులపై జరుగుతున్న అఘాయిత్యాలను లెక్క కట్టేందుకు జగన్మోహన్ రెడ్డి క్యూఆర్ కోడ్‌ను ప్రవేశపెట్టాడని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు పత్రి అంకుల్ అయ్యా, రమణయ్య, మేకల శ్రీను, ఎ కె సుందర్ రాజ్, తోటపల్లి సాగర్, వెంకన్న, నాయబ్ రసూల్, సాల్మన్ రాజ్, పాపయ్య, కుందుర్తి శ్రీనివాసులు, చిన్ని, సురేష్, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



హాస్టల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-మర్రిపాడు

స్థానిక బాలుర, బాలికల వసతి గృహాల్లో డాక్టర్ గోపీనాథ్ ఆదేశాల మేరకు విద్యార్థిని విద్యార్థులకు ఎఎన్ఎం శనివారం వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు మందులను పంపిణీ చేశారు. వ్యక్తి గత పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. మరుగు దొడ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆశ సుబ్బమ్మ, సంక్షేమాధికారులు మహమ్మద్ అలీ, సూర్యకుమారి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

- మృతుల్లో ఓ చిన్నారి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మండలం కరటంపాడు సమీపంలో ఓ కారు అదుపు తప్పి బ్రిడ్జి సిమెంట్ దిమ్మెను ఢీకొట్టిన ఘటన శనివారం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందారు. అందులో పాప ఉంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. జలసూత్రం వేమయ్య (55) తన కుటుంబంతో నెల్లూరు నుండి బద్వేల్‌కు బయలుదేరాడు. కారు కరటంపాడు గిరిజన కాలనీ వద్దకు వచ్చే సరికి ఎదురుగా మరో వాహనం రావడంతో తప్పించే క్రమంలో పక్కనే ఉన్న బ్రిడ్జి సిమెంటు దిమ్మను గట్టిగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో వాహనం నడుపుతున్న వేమయ్య అక్కడిక్కడే మృతి చెందాడు. కారులోని మిగిలిన ముగ్గురిని ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ జలసూత్రం సహస్ర (12నెలలు) అనే చిన్నారి మృతి చెందింది. చిన్నారి తల్లికి సోదరుడికి తీవ్ర గాయాలు కావడంతో నెల్లూరు వైద్యశాల తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఆత్మకూరు ఎస్‌ఐ షేక్ జిలాని ప్రమాద కారణాలను అడిగి తెలుసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-ఇందుకూరుపేట



దాసరి సుహాసిని మూడవ వర్ధంతి సందర్భంగా సుహాసిని చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు దాసరి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం ఇందుకూరు పేట ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో పేషంట్లకు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం వైద్యశాలకు దుప్పట్లను బహూకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి మండల అధ్యక్షుడు ఏకొల్లు పవన్ రెడ్డి, జనసేన జిల్లా యువత అధ్యక్షులు గుడిహరి కుమార్ రెడ్డి విచ్చేసి పేషంట్లకు పండ్లను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ సుహాసిని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాసరి విజయకుమార్ అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. పదో తరగతి ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు గత మూడు సంవత్సరాల నుంచి రూ. 25 వేల బహుమతి ఇస్తామని తెలిపారు. ప్రతిఒక్కరూ ఇలాగే సేవా మార్గంలో నడవాలని కోరారు. కార్యక్రమంలో వైద్యశాల మెడికల్ ఆఫీసర్ సునీల్, లేబూరు ఎంపిటిసి కనుపూరు మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తిరునాళ్ల పోస్టర్ ఆవిష్కరణ



ప్రజాశక్తి-కావలి : కావలి రూరల్ మండలం అన్నగారిపాలెంలో అక్టోబర్ 17వ తేదీ నుండి 19 వరకు మూడు రోజుల పాటు జరిగే ముందర పొట్టెమ్మ తల్లి దేవతా సహిత, గంగమ్మ తల్లి తిరునాళ్ల మహోత్సవ పోస్టర్‌ను కావలి ఎంఎల్‌ఎ కావ్య క్రిష్ణారెడ్డి శనివారం ఆవిష్కరించారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, ఎంఎల్‌ఎకు ఆహ్వాన పత్రికను అందజేశారు. అమ్మ వారి ఆలయానికి విచ్చేసి, ముందర పొట్టెమ్మను, గంగమ్మను దర్శించుకోవాలని ఎంఎల్‌ఎను వారు కోరారు. తప్పక విచ్చేస్తానని ఎంఎల్‌ఎ వారికి హామీనిచ్చారు.

జిల్లాలో క్షీణిస్తున్న శాంతిభద్రతలు

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలో శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయి. అనునిత్యం జిల్లాలో ఎక్కడో ఒక దగ్గర హత్య చోటు చేసుకుంటుంది. ఇటీవల నగరంలో పెన్నా బ్యారేజీ సమీపంలో చోటు చేసుకున్న డబుల్ మర్డర్ ఘటన ప్రజలు మరిచిపోక ముందే కావలి ప్రాంతంలోని రుద్రకోట సమీపంలోని పాలిటెక్నిక్ కళాశాలకు కూత వేటు దూరంలో రైల్వే గార్డుగా పనిచేస్తున్న సూర్యనారాయణ అనే వ్యక్తి మృత దేహం అనుమానాస్పద రీతిలో ఓ నీటి కాలువలో పడిపోయి ఉండటాన్ని స్థానికులు గుర్తించారు. ప్రమాదవశాత్తు కాలువలో పడి మృతి చెందారా.. లేక మరే కారణాలతో అయినా మృతి చెందారా.. అన్న విషయాన్ని పోలీసు విచారణలో తేలాల్సి ఉంది. మంగళవారం అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం కోసం ప్రయివేట్ వైద్యశాలకు వెళ్లి శస్త్ర చికిత్సలు నిర్వహించుకోని గదిలో నిద్రిస్తున్న ఓ మహిళ వద్ద నుంచి గుర్తు తెలియని వ్యక్తి గుట్టుచప్పుడు కాకుండా మాయం చేశాడు. వైద్యశాలలో ఉన్న సిసి పుటేజీ పరిశీలించి పోలీసులు కేసు నమోదు చేసుకోని నిందితుడిని కోసం దర్యాప్తు ప్రారంభించారు. సిఐటియు జిల్లా మహాసభలు నరుకూరు సెంటర్‌లో శనివారం రోజు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు మహాసభ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకోని సిఐటియు శ్రేణులు నరుకూరు ప్రాంతంలో భారీ ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లింపులు చేయకపోవడంతో, తమ బకాయిలు విడుదల చేసే వరకు ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేస్తున్నట్లు కార్పొరేట్ వైద్యశాలల యాజమాన్యాలు ప్రకటించాయి. దాంతో వామపక్ష పార్టీలు కూటమి ప్రభుత్వం ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించి సేవలను ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలంటూ సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టాయి. 25 సంవత్సరాలుగా తాము ఒకే క్యేడర్‌లో పనిచేస్తున్నామని, ఉద్యోగోన్నతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. జిల్లాలో పలుఅభివృద్ధి కార్యాక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసేందుకు ఒక్కరోజు సిఎం పర్యటన విజయవంతం కావడంతో ఒకపక్క అధికారులు మరోపక్క పార్టీ శ్రేణులు ఊపిరి పీల్చుకున్నాయి. రెండవ శనివారం సెలవు అయినప్పటికీ ప్రయివేట్ విద్యాసంస్థలు తరగతులు నిర్వహించడాన్ని గుర్తించిన ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించింది.

వీ
క్ష
ణం

CHANGE OF NAME

I,PULIMI SREEDHAR
S/o. PULIMI SIVARAMI REDDY(Old Name)
Resident of 27-2-250,Near Thyagaraja Kalyana Mandapam, Balaji Nagar,Nellore,S.P.S.R Nellore District,Andhra Pradesh.
I have changed my name as
PULIMI SRIDHAR
S/o.PULIMI SIVARAMI REDDY(New Name)
Hence after my name is known as
PULIMI SRIDHAR
S/o.PULIMI SIVARAMI REDDY(New Name)

Before The Honourable Deputy Registrar Of Chits / Arbitrator at Nellore
(Application for reference of a Dispute to Arbitration)
Dispute No. 253 of 2023

M/s. Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt., Ltd., Nellore, Rep.by its Manager/Foreman ... Disputant
Versus
1. Sk. Zuber and Others ... Opponents

Notice

To,
Opp-1. **Sk.Zuber,** S/o **Sk.Bhasheer,** resident of H.No. 21-5-38, Kamati Street, Chinna Bazar, Nellore-524001.
Opp-2. **Shaik Gafar,** S/o **Sk.Mahaboob Basha,** resident of D.No. 20-5-9, Virat Nagar, Khatija Mosque Line Road, Nellore-524001.
Opp-3. **Yanamadala Hazarathaiah,** S/o **Y.Penchalaiah,** resident of D.No. 24-2-2089, G1 Srinivasa Enclave, 10th Cross, Magunta Layout, Nellore - 524003.
Opp-4. **Sd. Niyaz,** S/o **Sd.Khaja Mohiddin,** resident of D.No. 20-4-618, Near MD Hospital Road, Meclains Road, Kotamitta, Nellore-524001.
Opp-6. **Sk. Basheer,** S/o **Sk. Chingheesha,** resident of D.No. 21-5-38, Kamati Street, Chinna Bazar, Nellore-524001.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్‌చిట్స్,నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసులో మీకు నోటీసునిమిత్తం **తే31-10-2025దికి** వాయిదా వేసియున్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైనతెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

దామా ధమరేశ్వర్, బి.ఎ., బి.ఎల్.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

Before The Honourable Deputy Registrar Of Chits / Arbitrator at Nellore
(Application for reference of a Dispute to Arbitration)
Dispute No. 22 of 2025

M/s. Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt., Ltd., Nellore, Rep.by its Manager/Foreman ... Disputant
Versus
1. Shaik. Abdul Khadeer and Others ... Opponents

Notice

To,
Opp-5.**Syed.Imtiyaz,** S/o **Sd. Khaja Mohiddin,** D.No.20-4-618, Meclins Road, old Bypass Road, Nellore-524001.
Opp-6. **Manchikanti Sudhakar Rao,** S/o **M.Ramasubbaiah,** Flat No.101, KRS Homes, Apollo Hospital Centre, 5th Line, Harinathapuram, Nellore-524003.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్‌చిట్స్,నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసులో మీకు నోటీసునిమిత్తం **తే31-10-2025దికి** వాయిదా వేసియున్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైనతెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

దామా ధమరేశ్వర్, బి.ఎ., బి.ఎల్.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

Before The Honourable Deputy Registrar Of Chits / Arbitrator at Nellore
(Application for reference of a Dispute to Arbitration)
Dispute No. 29 of 2025

M/s. Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt., Ltd., Nellore, Rep.by its Manager/Foreman ... Disputant
Versus
1. Veguru Manoj Babu and Others ... Opponents

Notice

To,
Opp-1. **Veguru.Manoj Babu,** S/o **Veguru. Venkata Ramana Reddy,** Occ: Business, resident of Flat No.101, Sri Sai Balaji Nilayam, 6th Line, Jagadeeshnagar, Childrenpark Road, Nellore Town, SPSR Nellore District.
Opp-5. **Katuru Sindhura,** W/o **Manoj Babu,** Occ: Business resident of Flat No.101, Sri Sai Balaji Nilayam Apartments, 6th Line, Jagadeesh Nagar, Childrenpark Road, Nellore Town, SPSR Nellore District.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్‌చిట్స్,నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసులో మీకు నోటీసునిమిత్తం **తే31-10-2025దికి** వాయిదా వేసియున్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైనతెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

దామా ధమరేశ్వర్, బి.ఎ., బి.ఎల్.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

Before The Honourable Deputy Registrar Of Chits / Arbitrator at Nellore
(Application for reference of a Dispute to Arbitration)
Dispute No. 254 of 2023

M/s. Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt., Ltd., Nellore, Rep.by its Manager/Foreman ... Disputant
Versus
1. Shaik Abdul Khadeer and Others ... Opponents

Notice

To,
Opp-2. **Syed.Imtiyaz,** S/o **Khaja Mohiddin,** resident of D.No.20-4-618, Meclain Road, Near MD Rafi Hospital Road, Near Old By pass Road, Nellore District - 524001.
Opp-3. **Shaik. Shafiya,** W/o **Sk. Gafar,** resident of D.No.20-5-9, Virat Nagar, Near Old bypass Road, Nellore-524001.
Opp-5. **Madaparthi Sreenivasulu,** S/o **M.Audiseshaiah,** Occ: SGT, resident of Near Srinivasa Theater, Lakshmi Nagar, Kovur, Nellore-524137.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్‌చిట్స్,నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసులో మీకు నోటీసునిమిత్తం **తే31-10-2025దికి** వాయిదా వేసియున్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైనతెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

దామా ధమరేశ్వర్, బి.ఎ., బి.ఎల్.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

Before The Honourable Deputy Registrar Of Chits / Arbitrator at Nellore
(Application for reference of a Dispute to Arbitration)
Dispute No. 26 of 2025

M/s. Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt., Ltd., Nellore, Rep.by its Manager/Foreman ... Disputant
Versus
1. Kaniyampati Sai Madhur and Others ... Opponents

Notice

To,
Opp-1. **Kaniyampati Sai Madhur,** S/o **K.Mahendra,** Occ: Private Job, resident of Old Sachivalayam Street, Ex Corporater, Sankranthi Kalyan's Street, 3rd Mile, Navalakula Garden, Nellore Town, SPSR Nellore District.
Opp-2. **Kaniyampati Mahendra,** S/o **K.Yadagiri,** Occ: School Asst, resident of Old Sachivalayam Street, Ex Corporater, Sankranthi Kalyan's Street, 3rd Mile, Navalakula Garden, Nellore Town, SPSR Nellore District.
Opp-3. **Malle Prasad,** S/o **M.Venkateswarlu,** Occ: SGT, resident of Jirravaripalem (Vi), Kaligiri (Md), SPSR Nellore District.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్‌చిట్స్,నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసులో మీకు నోటీసునిమిత్తం **తే31-10-2025దికి** వాయిదా వేసియున్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైనతెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

దామా ధమరేశ్వర్, బి.ఎ., బి.ఎల్.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.